నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
19 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# సతికిలబడుతున్న బాల కార్మిక చట్టాలు..!!

- బడికి దూరమవుతున్న బాల్యం
- కొరవడుతున్న పురోగతి
- చేష్టలుడిగిన కార్మిక శాఖ
- బాల కార్మికుల లెక్కలు తేల్చడం లో విఫలం
- నిర్వీర్యంగా మారిన బాల కార్మిక చట్టాలు

**ఉమ్మడి గుంటూరు జిల్లా లో బాల కార్మికుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పొట్ట గడవటం కష్టమైన అనేకమంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువులు మానేయించి కార్మికులుగా మార్చేస్తున్నారు. పలక, బలపం పట్టి ఉత్సాహంగా ఆటపాటతో చదువుకోవాల్సిన చిన్నారులు పలుగు పారా ఎత్తి, తాపీ పట్టి, బొచ్చెలు మోస్తూ, రాళ్లు కొడుతూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. సగటు మనిషి జీవనం ముందుకు సాగటం కష్టమైన తరుణంలో కోట కూడు గడవక పిల్లల చేత వెట్టి చాకిరీ చేయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించి వారిని చదువు వైపు దృష్టి మరల్చటానికి ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బాల కార్మికుల హక్కులు, వారికోసం రూపొందించిన చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవడానికి కార్మిక శాఖ అధికారులు భయపడి పోతున్నారు..**

- గుంటూరు జిల్లా
నేటి దినపత్రిక సూర్య బ్యూరో

బాలకార్మికులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగి పోతున్నారు. వారి కోసం రూపొందించిన చట్టాలు చతికిల పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక శక్తిలో వేలమంది  మంది బాలలు ఉన్నారు. ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు వెట్టి చాకిరీ చేస్తూ మగ్గిపోతున్నారు. . దీంతో బాలకార్మిక వ్యవస్థకు అంతం లేకుండా పోయింది. బాలకార్మికుల సంఖ్యపై ప్రభుత్వం వద్ద ఎలాంటి గణాంకాలూ అందుబాటులో లేవని తెలుస్తోంది. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ సమస్యను పర్యవేక్షిస్తున్న జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ)కి సరైన నిధుల కేటాయింపులు లేకపోవడమే అందుకు కారణం. 2016లో సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎన్‌సీఎల్‌పీని విలీనం చేసినప్పటి నుంచి బాలకార్మికులకు సంబంధించిన రికార్డులు లేవని, వాటికోసం తరవాతి జనగణన దాకా వేచి చూడాల్సిందేనని గత ఏడాది పార్లమెంటులో పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్నిబట్టి బాల కార్మికుల సంక్షేమంపై  కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అవగతమవుతోంది. ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, వార్డు, వీధుల్లో పర్యటించి బాల కార్మికుల లెక్కలు తేల్చాల్సిన అధికార గణం ఇంకా నిద్రావస్థలోనే ఉండిపోయింది. బాలకార్మికుల గణాంకాల కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘం 14 మంత్రిత్వ శాఖలను సంప్రదించినా సరైన సమాచారం లభించలేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుసుకోవచ్చు.. బాలకార్మికుల కోసం ఎన్‌సీఎల్‌పీ నెలకొల్పిన పాఠశాలలు సైతం మూడు, నాలుగేళ్ల పనిచేసి నిధుల కొరతతో మూతపడ్డాయి.

**చట్టాలున్నా ఫలితమేదీ?**

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అయిదు నుంచి 14 ఏళ్ల మధ్య వయసులో వేలమంది  బాలలు పనుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. . అదే వయసు వారిలో అనేకమంది చదువు సంధ్య లేక  బడి బయట ఉన్నారు. బాలకార్మిక శ్రామిక శక్తిలో 14-17 ఏళ్ల మధ్య వయసు వారు దాదాపు 48 శాతం ఉన్నారని ఇటీవల సేవ్ ది చిల్డ్రన్ సంస్థ లెక్కగట్టింది. వారిలో బాలికల కంటే బాలురే మిగతా 3వ పేజీలో









## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రతినెలా సమావేశం

- ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు నిర్ణయం
- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి  అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరించటానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి నెల సమావేశం నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి డా. తాతా సేవాకుమార్, బహుజన సమాజ్ పార్టీ నుంచి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ నుంచి పద్మనాభరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిళ్లా సునీల్ కుమార్, తెలుగు దేశం పార్టీ నుంచి కంచర్ల శివరామయ్య, జనసేన పార్టీ నుంచి సీహెచ్ త్రినాధ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించటాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి నెల సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో ప్రతి నెల మిగతా 3వ పేజీలో

## సునీత విలియమ్స్ విశ్వాసం గొప్పది : జి.శాంతమూర్తి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తి సునీత విలియమ్స్ అంతరిక్షం నుండి ఆరోగ్యంగా సురక్షితంగా ఆమె భువికి చేరాలని ఆమెకు ఉత్తరం వ్రాశారు.సునీత విలియమ్స్ నమ్మకం అచంచలమైనది.సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ ఆమె ధైర్య సాహసాలుఅమోఘం.ఆమెతో బుచర్ విల్ మోర్ సురక్షితంగా రావలని కోరారు. చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా(విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ) విద్యార్థులు 28/09/2007లో అంతర్జాతీయ అంతరిక్ష సదస్సుకు విద్యార్థులతో పాటు వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి పాల్గొని సునీత విలియమ్స్‌కు సందేశంతో కూడిన మెమోంటో అందజేశారు. సునీత విలియమ్స్ బుచర్ విల్ మోర్ ఆరోగ్యంగా సురక్షితంగా భూమికి చేరాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు....




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న దృష్ట్యా పిడుగురాళ్లలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో పతిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసినట్లు సి.ఐ.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ హెల్త్ సెంటర్ సిబ్బంది మెడిసిన్ అందుబాటులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంవత్సరం పాటు కష్టపడి చదివిన విద్యార్థిని, విద్యార్థులు, పరీక్షలకు అవసరమైన సరంజామాతో సంతోషంగా పరీక్ష కేంద్రాలకు బయలుదేరి ఉత్సాహంతో పరీక్షలు రాయాలని తెలిపారు.

## ఏపీ నూతన విద్యా హబ్‌గా మారనుందా?



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విదేశీ వర్శిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. బిట్స్ పిలానీ క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేయడానికి 70 ఎకరాలు కేటాయించినట్లు నారా లోకేశ్ తెలిపారు. టాటా లాంటి ప్రముఖ సంస్థలు కూడా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డీప్ టెక్ యూనివర్శిటీ ఏర్పాటు కూడా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ వర్సిటీలు త్వరలో ప్రారంభం కానున్నాయని వివరించారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో రావడానికి ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీల ఆస్తుల వివరాలు జిల్లా గెజిట్‌లో ప్రచురించాలి : హైకోర్టు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీల ఆస్తుల వివరాలను జిల్లా గెజిట్లో ప్రచురించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమి షనరు హైకోర్టు ఆదేశించింది. చర్యల వివరాలను తదు పరి విచారణనాటికి న్యాయస్థానానికి చెప్పాలని స్పష్టం చేసింది. ఏపీ గ్రామపంచాయతీ (ఆస్తుల రక్షణ) నిబంధనలు-2011 ప్రకారం గ్రామపంచాయతీకి సంబంధిం చిన భూముల జాబితాను సిద్ధం చేసి గెజిట్లో ప్రచురిం చాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్, జిల్లాపంచాయతీ అధికారి, కలెక్టర్లపై ఉందని పేర్కొ న్నారు. గెజిట్ ప్రచురిస్తే ఆస్తుల రక్షణతోపాటు ఆక్రమ ణలపై చర్యలకు అవకాశముంటుందని తెలిపారు.

## ఏపీలో మండల పరిషత్‌లకు 20% ఆర్థిక సంఘం నిధులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో జిల్లా , మండల పరిషత్తు, గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. మండల పరిషత్లకు మొత్తం నిధుల్లో ఇక నుంచి 20శాతం కేటాయించనున్నారు. గతంలో ఇది 15 శాతం ఉండేది. జిల్లా పరిషత్లకు ఇప్పటి వరకు 15 శాతం ఉండగా..దాన్ని 10 శాతానికి తగ్గించారు. గ్రామ పంచాయతీలకు గతంలో మాదిరిగానే 70 శాతం నిధులు కేటాయిస్తారు.

# అస్మిత ఖేలో ఇండియా తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు అస్మిత ఖేలో ఇండియా %-% తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్, ఖేలో ఇండియా సమర్పణలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెనాలిలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా %-% తైక్వాండో సిటీ లీగ్‌లో తమ వర్సిటీకు చెందిన విద్యార్థులు 11 పతకాలను కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఇందులో 1 బంగారు పతకం, 5 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయని తెలిపారు. 62 కేజీల విభాగంలో అషాంటే ( మెకానికల్, మొదటి సంవత్సరం) అనే విద్యార్థిని బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. 67 కేజీల విభాగంలో ఎండీ.కరిష్మా (సీఎస్‌ఈ, రెండో సంవత్సరం), 62 కేజీల విభాగంలో పీ.వెంకట కామ్య (సీఎస్‌ఈ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో ఎన్.యగ్నస్ (బీఫార్మసీ, రెండో సంవత్సరం), 73 కేజీల విభాగంలో కళాజోత్స్న ( సీఎస్‌ఈ, రెండో సంవత్సరం), 53 కేజీల విభాగంలో టీ.భవ్యశ్రీ (సీఎస్‌ఈ, మొదటి సంవత్సరం) అనే విద్యార్థులు రజత పతకాలతో సత్తాచాటారని పేర్కొన్నారు. 53 కేజీల విభాగంలో కే.సాయి వర్షిణి (సీఎస్ఈ డేటా సైన్స్, మొదటి సంవత్సరం), 67 కేజీల విభాగంలో ఎల్.తేజస్విణి (సీఎస్‌ఈ ఏఐఎంఎల్, రెండో సంవత్సరం), 46 కేజీల విభాగంలో పీ.వీణా మాధురి ( బయోటెక్నాలజీ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో వీ.నిఖిల (బయోటెక్నాలజీ, రెండో సంవత్సరం), 67 కేజీల విభాగంలో సీ.పద్మిణి ( బయోటెక్నాలజీ, మొదటి సంవత్సరం) అనే విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారని తెలియజేసారు. అస్మిత ఖేలో ఇండియా %-% తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటిన విద్యార్థులను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు అభినందించారు.

# చేనేతల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ కృషి





### చేనేత కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేసిన తమ్మిశెట్టి జానకీదేవి

**మంగళగిరి మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు, ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో 26వ వార్డు పాత మంగళగిరి భద్రావతి నగర్ లో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇచ్చేందుకు మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. చేనేతల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి చరిత్రలో మరవలేనిది అని అన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమానికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లబత్తుని లక్ష్మణరావు, 26 వార్డు అధ్యక్షులు ఉద్దంటి గాంధీ, గంజి లక్ష్మయ్య, బిట్రా నాగేశ్వర రావు, అడిగోపుల శ్రీనివాస రావు, కొన్నెల్ల పూర్ణచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించిన ఎమ్మార్పిఎస్ నాయకులు



గుంటూరు మేజర్ న్యూస్ : మహాజన నేత, బడుగు బలహీనుల ఆశా జ్యోతి, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం, మంగళవారం ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, ఏంఎస్పి నియోజకవర్గ ఇంచార్జి బోయనపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో చంద్రగిరి కేంద్రంగా క్లాక్ టవర్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, వర్గీకరణ కోసం అమరులైన వారికీ నివాళులు అరపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పిఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ సంగీతం రామూర్తి మాదిగ హాజరైనారు. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ మాట్లాడుతూ ఎండిఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయడు ఎలక్షన్స్ ముందు చేపినట్లు ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పడం జరిగింది. నిన్నటి రోజున రాష్ట్ర క్యాబినెట్ లో ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణకు ఏర్పాటు చేసిన రాజీవ్ రంజాన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ మంత్రులతో చర్చించి ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిట్ గా అమలు చేయాలని సి ఎం చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఎస్సి గ్రూప్ 1 లో రెల్లి ఉపకులాల కు 1 శాతని, గ్రూప్ 2 లో మాదిగ ఉప కులాలకు 6.5 శాతని, గ్రూప్ 3 లో మాల ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు, సామజిక న్యాయ సిద్దాంతాని అమలు చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు గారికి, క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మార్పిఎస్ తిరుపతి జిల్లా పక్షాన కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సీనియర్ నాయకులు రిటైడ్ టీచర్ సంగీతం గోవిందయ్య మాదిగ, కాగితాల వరముని మాదిగ, ఇరపాలపాటి బాలాజీ మాదిగ, విసిరిపాటి శంకర్ మాదిగ బోదేద్దుల సుబ్రమయ్య మాదిగ , గ్రామం కమిటీ అధ్యక్షులు కుప్పటూరి మందేరవ మాదిగ, రాయాలాపురం సర్పంచ్ పైడిపాటి వెంకటయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ అరుణకుమారి



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 25 వ వార్డు పరిధిలో ఉన్న జోసఫ్ నగర్ నేతాజీ నగర్ లో జరుగుతున్న డ్రైనేజీ, సిసి రోడ్ల పనులను 25 వ వార్డు లికార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారి పరిశీలించారు.,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అర్హులకు పెన్షన్లు ఇచ్చేందుకు చర్యలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ శాసనమండలిలో మరో కీలక అంశం ప్రస్తావనకు వచ్చింది. పెన్షన్లర్ల తగ్గింపు, 50 ఏళ్లకే పెన్షన్ హామీపై వైసీపీ సభ్యులు కూటమి ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలోనే వారి ప్రశ్నలపై మంగళవారం.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు టైమ్ తీసుకుంటే.. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని గుర్తు చేశారు. ప్రస్తుతం అనర్హుల పెన్షన్లనే తొలగిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం 60 ఏళ్ల వయసు, ఆపై దాటిన వారికి సామాజిక పెన్షన్లు అందుతున్నాయి.

**బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ పై మంత్రి కొండపల్లి కీలక ప్రకటన**

అయితే 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని నాడు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అందుకోసం అర్హులైన నిరుపేదలు అందరికీ సామాజిక భద్రతా పింఛనులు అందేలా చూసేందుకై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు కూడా కృషి చేశారు. ఈ క్రమంలోనే పలువురు అనర్హులు పెన్షన్లు అందుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. దాంతో జిల్లాల వారీగా వీరి లెక్కలను ప్రభుత్వం సేకరించింది. అర్హత లేకపోయినా పెన్షన్లు అందుకుంటున్న వారిని గుర్తించి పెన్షన్లను తొలగిస్తున్నారు. రాష్ట్రంలో 50 నుండి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు దాదాపు 15 లక్షలుగా ఉన్నట్లు గుర్తించారు. అయితే వారికి పింఛను అందజేసే విధానం పైన ఒక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్దేశించారు. ఇందు కోసం అధికారులు, మంత్రులకు కూడా బాధ్యతలు కేటాయించారు. ఇక ఇప్పుడు మంత్రి ప్రకటనతో త్వరలోనే రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇవ్వడం గ్యారంటీ అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయని.. కానీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెంచామని.. వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి.. ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రతినెలా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

మొదటి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీలు తెలిపిన అంశాలు, సూచనలు, సలహాలను జిల్లా స్థాయిలో పరిష్కరించే వాటిని వెంటనే పరిష్కరించటం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలోను, పాలసీలకు సంబంధించిన అంశాలు, సలహాలపై చర్యల కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఓటరు కార్డులకు డోర్ నెంబర్లు సక్రమంగా ఉండేలా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎస్-ఎస్ఆర్ కు ముందుగానే పైలెట్ గా పట్టణాల్లో ఒక పోలింగ్ బూత్ లో ఓటర్లు డోర్ టూ డోర్ వెరిఫికేషన్ చేసి ఒకే కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ బూత్ లో ఉండేలా పరిశీలన చేయాలన్నారు. ఓటరు కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానం అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి ఓట్లు, డబల్ ఎంట్రీ ఓట్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బీఎల్వోలు తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. బీఎల్వోలకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించి, క్షేత్ర స్థాయిలో సక్రమంగా విధులు నిర్వహించేలా ఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో తెలిపిన అన్ని అంశాలను మినిట్స్ రూపంలో నమోదు చేసి వాటికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజా వలి, ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, లక్ష్మీ కుమారి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

# కావటి రాజీనామాపై స్పందించిన పశ్చిమ ఎమ్మెల్యే




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజలు వారిని చిత్తుచిత్తుగా ఓడించారని ముఖం చెల్లక రాజీనామా చేసి, మా ప్రభుత్వం అవమానిస్తుంది అని వంక చూపటం హాస్యాస్పదంగా ఉంది. ఈ కావటి మనోహర్ నాయుడు మేయర్‌గా ఉన్న సమయంలో కార్పొరేషన్ లో పనిచేసే కార్మికులను తన ఇంట్లో సొంత పనులకు వాడుకోవటం వాస్తవం కాదా ? మేము అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తించి వారిని కార్పొరేషన్ లోనే పనిచేసేలా ఆదేశాలు ఇచ్చాము. దీనికి కూడా తనకి గౌరవము ఇవ్వటం లేదని చెప్పటం చూస్తుంటే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలని చూడటం అవివేకం. ఈ సారి అధికారంలోకి వస్తామని బీరాలు పలుకుతున్న మనోహర్ నాయుడు మీరు గెలిచిన నాటి నుండి ఏమి చేశారు అనేది ప్రజందరూ చూశారు కాబట్టే మిమ్మల్ని ఇంటికి పరిమితం చేశారు. అసత్యాలు ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలంటే కుదరదు. ముందు మీరు ప్రజల్లోకి వెళ్లి వారి మనస్సులు గెలుచుకుంటే వారే మిమ్మల్ని అధికారంలోకి తెస్తారు. తప్ప మిమ్మల్ని మీరు ఏదో అనేటట్లు ఊహించుకోవద్దు. అధిష్ఠానం ఎవరిని సూచిస్తే వారే మేయర్ అవుతారు. ఆ మేయర్ అభివృద్ధిలో భాగమవుతారు.

# సతికిలబడుతున్న బాల కార్మిక చట్టాలు..!!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80శాతం పిల్లలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పెద్ద పట్టణాల్లో పనులు ఎక్కువగా లభిస్తున్నందువల్ల చిన్నారుల వలసలు కొనసాగుతున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం- పట్టణీకరణ ప్రాంతాల్లో అయిదు నుంచి 14 ఏళ్ల వయసులోని బాలకార్మికుల్లో 50 శాతం పెరుగుదల కనిపించింది. అయితే దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాదిలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం వంటి కారణాలతో బడి ఈడు పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి తల్లిదండ్రులు వారిని పనులకు పంపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబాల అప్పులు సైతం చిన్నారులను బాలకార్మికులుగా మార్చేస్తున్నాయి. ఏదైనా పనిలో పిల్లలను నియమించడం 2016లో సవరించిన బాల, కౌమారదశ కార్మిక (నిషేధం- నియంత్రణ) చట్టం-1986 ప్రకారం గుర్తించదగిన క్రిమినల్ నేరం. కర్మాగారాల చట్టం-1948 ప్రకారం గనులు, పేలుడు, మండే పదార్థాల తయారీ సంస్థల్లో, ప్రమాదకర వృత్తుల జాబితాలో చేర్చిన పనుల్లో కౌమారదశలో ఉన్నవారిని నియమించకూడదు. ప్రమాదకర పరిశ్రమల్లో బాలకార్మికులను చేర్చుకోవడాన్ని రాజ్యాంగంలోని 24వ అధికరణ సైతం వ్యతిరేకించింది. దేశవ్యాప్తంగా బాలకార్మికుల్లో 55 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నట్లు ఐఎల్ఓ వెల్లడించింది. 63 శాతం బాలకార్మికులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది. వ్యవసాయేతర ప్రధాన రంగాలన్నింటా బాలకార్మికులు కనిపిస్తారు. 2014 డిసెంబరులో అమెరికా కార్మిక శాఖ బాలకార్మికుల ద్వారా ఉత్పత్తయిన వస్తువుల జాబితాను విడుదల చేసింది. వాటిలో 23 రకాలు భారత్‌లో రూపొందుతున్నట్లు వెల్లడించింది.

**సమష్టి కృషి అవసరం**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి. ఉచిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా బడి వయసు బాలలెవరూ విద్యకు, విజ్ఞానార్జనకు దూరం కాకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అనాథలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు జీవనోపాధి కోసం వారు బాల్యంలోనే పనులు చేయకుండా వారికి చేయూత అందించాలి. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడంలో సమాజమే కీలకంగా నిలుస్తోంది. పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో తెలియకపోవడం వల్లనే అది ఇంకా ఉనికిని చాటుకొంటోంది. తక్కువ వేతనంతో ఎక్కువ సమయం పనిచేయించుకోవచ్చనే ఉద్దేశంతో యజమానులు పిల్లలను పనుల్లో నియమించుకుంటున్నారు. బాలకార్మికుల నిషేధ చట్టాల గురించి యజమానులకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ప్రభుత్వ విధులకు ప్రజల మద్దతు తోడైతే బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం పెద్ద కష్టం కాదు. బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనే వాస్తవాన్ని సమాజానికి వివరించి దేశ సౌభాగ్యానికి పిల్లల చదువు, వారి సరైన ఎదుగుదల అత్యంత కీలకమని అర్థమయ్యేలా చేయాలి.

**కొరవడుతున్న పురోగతి**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు 1979లో గురుపాదస్వామి కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం తెచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేస్తున్నవారి పునరావాసంపై దృష్టి సారించేందుకు 1987లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక, ఉపాధి కల్పనా మంత్రిత్వ శాఖ బాలకార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. పలు స్వచ్ఛంద సంస్థలు బాలల విద్య, ఇతర వసతుల కల్పనకు కృషిచేసినా ఫలితం దక్కలేదు. బాలకార్మికుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాల వల్ల పురోగతి కొరవడుతోంది.

**బడికి దూరం**

పేదరికం, ప్రభుత్వ అరకొర విద్యా సదుపాయాలు బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి కారణాలని బీబీసీ నివేదిక నిర్ధారించింది. బాలురతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో బాలికలు చదువుకు దూరమై, ఇంటి పనుల్లో నిమగ్నమవుతున్నారని యునిసెఫ్ గుర్తించింది. పాఠశాల అందుబాటులో ఉన్నా విద్యావ్యయం భరించలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వేధింపులు, లింగ దుర్విచక్షణ వంటి కారణాలతో ఎక్కువ మంది బాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. పిల్లల సంపాదన కుటుంబ మనుగడకు కీలకమని తల్లిదండ్రులు భావించడమూ పిల్లలు బడికి దూరంకావడానికి ఒక కారణం. కొన్ని కుటుంబాల మొత్తం ఆదాయంలో 25 నుంచి 40శాతందాకా పిల్లల ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా.

# గుంటూరు పశ్చిమ అభివృద్ధికి ప్రగతి బాటలు

**ఎమ్మెల్యే గళ్ళ మాధవి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తున్నామని, ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. మంగళవారం 43 డివిజన్ లో సాయిబాబా రోడ్డు, ద్వారకా నగర్ మరియు కొమ్మినేని నగర్ లో మొత్తం 1కోటి 79లక్షల 95వేల రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైన్లు మరియు ఆర్ సీసీ కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాను. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వం టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట్ల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా కక్షపూరితంగా వ్యవహరించారు. కక్షలు మా లక్ష్యం కాదు. నేను గెలిచిన నాటి నుండి ఈ రోజు వరకు కోట్లాది రూపాయల పనులు జరిగాయి. గత 5 సంవత్సరాలో పూర్తవని ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు, దర్గా పక్క రోడ్డు మరియు కలెక్టరేట్ రోడ్డు,నల్లచెరువు ఎత్తు రోడ్డు,మార్కెట్ సిగ్నల్స్ వద్ద రోడ్డు పనులు పూర్తి చేశాం. అంతర్గత రోడ్లు, డ్రైన్లు ఇప్పటికే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చాము. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో మార్క్ చూపిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సాయిబాబా రోడ్డు పడమర కొరిటపాడు మెయిన్ రోడ్డు నుండి నార్నే టవర్స్ వరకు 40 లక్షల రూపాయల అంచనాలతో రోడ్డుకి వైపులా సీసీ డ్రైన్లు, ద్వారక నగర్ మెయిన్ రోడ్డు, అమరావతి మెయిన్ రోడ్డు నుండి ముత్యాల రెడ్డి నగర్ 8వ లైన్ వరకు రూ.49.95 లక్షలతో సిసి రోడ్ నిర్మాణం. కొమ్మినేని నగర్ 1వ లైన్ 1వ అడ్డ రోడ్డు వరకు సీసీ డ్రైన్లు మరియు ఆర్.సీ.సీ కల్వర్టులు రూ.41 లక్షలతో నిర్మాణం. కొమ్మినేని నగర్ రెండు మరియు మూడు లైన్లో రూ.49 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, ప్రసాద్, జమ్ముల వీరాంజనేయులు, సాయి,మన్నవ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తల్లి పిచ్చమ్మకు గోపిరెడ్డి నివాళి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :**
తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతః సోమవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఉదయం మేదరమెట్ల వెళ్లారు. ఈ సందర్భంగా పిచ్చమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి,, పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపిరెడ్డి వెంట పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి, రొంపిచర్ల ఏఎంసీ మాజీ ఛైర్మన్ పచ్చవ రవి పాల్గొన్నారు.

## వినుకొండలో వృద్ధురాలు దారుణహత్య..?



**వినుకొండ, మేజర్ న్యూస్:**
వినుకొండ పట్టణంలో వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది వినుకొండ పట్టణం లోని కొత్తపేట వినాయక టెంపుల్ పక్క గల్లీలో ఉంటున్న కొప్పరపు సావిత్రి( 70)గా గుర్తింపు ఈ హత్య గురించి మిగతా వివరాలు తెలియాల్సి ఉంది. దోపిడీ దొంగలు ఇంట్లోకి ప్రవేశించి హత్య చేసినట్లుగా అనుమానిస్తున్న కుటుంబ సభ్యులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వినుకొండ పోలీసులు.


## ఎమ్మెల్యే డా.చదలవాడను ఆహ్వానించిన టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు, వారి సతీమణచదలవాడ సుధారాజేశ్వరి అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వస్తున్న సందర్భంగా టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు ఘనంగా నియోజక వర్గానికి ఆహ్వానిచారు. కారు, బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్గం మధ్యలో అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూల మాలలు వేశారు బాణాసంచాను కాల్చారు మహిళలు హారతులు ఇచ్చారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. యువత సందడిగా ప్రోక్లైన్లపై నిల్చుని వినూత్న రీతిలో ఆహ్వానించారు తమ ప్రియతమ నేత నియోజక వర్గంలోకి రావడన్ని కొలహల వాతావరణాన్ని ఏర్పరిచారు. అందాన్ని వ్యక్తపరిచారు. తమ గృహానికి చేరుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు కూటమి నాయకులకు కార్యకర్తలకు మహిళలకు ధన్యవాదాలు తెలిపి అసెంబ్లీకి పయనమయ్యారు.

## ప్రభుత్వ పాలనలో కొత్తసంస్కరణలకు నాంది వాట్సాప్ పాలన చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్:**
అసెంబ్లీలో వాట్సాప్ పాలనపై జరిగిన లఘు చర్చలో మాట్లాడిన జీవీరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వాట్సాప్ పాలనలో కొత్త సంస్కరణలకు నాంది పలికినట్లు అయిందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వాట్సాప్ ద్వారానే 400 సేవలు అందించడం ద్వారా దేశంలోనే ఏపీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మంగళవారం అసెంబ్లీలో వాట్సాప్ పాలనపై జరిగిన లఘు చర్చలో ఈ మేరకు మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. మనమిత్ర ద్వారా ప్రజలకు మంచి మిత్రులుగా సేవలు అందిస్తున్నందుకు మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తక్కువ చదివిన వారు కూడా ఈజీగా ఆపరేట్ చేసుకునేలా ఈ సేవలు ఉండడం అభినందనీయమన్నారు. ఇది తప్పనిసరిగా కోట్లాది మంది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని



పారదర్శకత, సుపరిపాలన, అవినీతి నియంత్రణలో ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎవరు దరఖాస్తు చేసుకున్నా కులం, మతం, రాజకీయాలకు అతీతంగా వారికి న్యాయబద్ధంగా సేవలు అందుతాయన్నారు. అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని. ప్రజలకు వేగంగా సేవలు లభిస్తాయన్నారు. దరఖాస్తు నుంచి పరిష్కార వరకు అన్నీ నిర్ణీత సమయంలో పూర్తి అవుతాయని, ముఖ్య మంత్రి చంద్రబాబు లక్ష్యమైన పేపర్‌లెస్ గవర్నెన్స్ కూడా సాకారమై ఖర్చులు తగ్గుతాయన్నారు. ఇదే సమయంలో కుల ధ్రువీకరణలను శాశ్వతవిధానంలో అందించడం, సర్వర్ల సామర్థ్యం పెంపు, చెల్లింపుల వేగం పెంచడం, జనన ధ్రువీకరణ పత్రాల దరఖాస్తుల గడువు పెంచడంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వాట్సాప్‌కే ధ్రువపత్రాలు కూడా పంపి ప్రింట్ తీసుకునే అవకాశం కల్పించాలని, ఫోన్‌లో చూపినా చెల్లుబాటే అవకాశం కల్పించాలని సూచించారు.

## పిడికి వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు..

**ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలి...**

**సకాలంలో వేతనాలు చెల్లించాలి...**

**పీడి కి వ్యవసాయ కార్మిక సంఘం వినతి...**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికార యంత్రాంగం కూలీలకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చూపుతుందని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు విమర్శించారు. ఈ మేరకు పథకం కూలీల సమస్యలు పరిష్కరించాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని మంగళవారం రామిరెడ్డిపేట లోని పీడి కార్యాలయంలో డ్వామా పీడి సిద్ధలింగమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో కూలీలకు పని ప్రదేశాలలో వసతులు కల్పించడం లేదన్నారు. వడదెబ్బకు గురై అస్వస్థకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కూలీల పనులను పరిశీలించి వారితో మాట్లాడిన నేపథ్యంలో పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఉపాధిహామీ కూలీలు కోరారన్నారు. కొద్ది రోజులలో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడం వ్యవసాయ పనులు ముగియడం తదితర కారణాలతో కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కూలీలు వలసలు నివారించేందుకు కొత్త పనులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ కూలీలు పని చేసి నెలలు కావస్తున్న వేతనాలు అందుకే ఇబ్బంది పడుతున్నారని వెంటనే వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయాలకతీతంగా కూలీలకు పనులు చూపించాలని దళిత గిరిజనులను అందరితో సమానంగా కాకుండా వేరుగా ఆలస్యంగా పనులు చూపడం జరుగుతుందని మొదటి ప్రాధాన్యత ఇచ్చి దళిత గిరిజనులకు ఉపాధి హామీ పనులు చూపించాలని కోరారు. పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, నీడ కోసం కోసం టెంట్లు,పే స్లిప్పులు ఇవ్వాలని పని దినాలు పెంచి వేసవి అలవెన్సులు పని ముట్లు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం సూచించిన డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించిన డ్వామా పీడి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పెండింగ్ వేతనాలు త్వరిత గతిన చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కారుచోల రోశయ్య, జిల్లా నాయకులు కొమ్ముల నాగేశ్వరరావు, జమండ్లమూడి భగత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య సమావేశం



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండల పరిషత్ కార్యాలయంలో నెలవారి మండల సమైక్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా శ్రీనిధి మేనేజర్ శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు గుంటుపల్లి సుజాత, లీగల్ కోఆర్డినేటర్ ఎం.బ్రహ్మయ్య, సీసీలు కొండలు, హనుమంతరావు, సుబ్బారావు, రాజశేఖర్, వెంకట్రావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

**నూజెండ్ల మేజర్ న్యూస్:**
మండలంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపులకు ప్రజలందరూ సహకరించి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. 19/3/25ఐనవోలు, పాత జడ్డవారిపాలెం. 20/3/2 పెద్దవరం, కొత్తజడవారి పాలెం. 21/3/25 మృత్యుంజయపురం, పాత చెరువుపాలెం. 22/3/25 తంగిరాల, కొత్త చెరుకుంపాలెం. 25/3/25 జంగాలపల్లె, పాత నాగిరెడ్డిపల్లె. 26/3/25 త్రిపురాపురం, పమిడిపాడు. 27/3/25



తళార్లపల్లె ముతరాజు పాలెం. గ్రామాలలో నిర్వహించే క్యాంపులలో బర్త్ సర్టిఫికెట్ ఉన్న ప్రతి బిడ్డకు బాల ఆధార్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## దుగ్గిరాల మండలంలో పెసర కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న అధికారులు : ఎంఎ ఓ. పి. శిరీష

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల గ్రామాల్లో పెసర కొనుగోలు కేంద్రాలను త్వరలోప్రారంభించ.ను న్నట్లు మండల వ్యవసాయ అధికారి పి . శిరీష. మంగళవారం తెలిపారు. రైతులు ఎవరు తొందరపడి ఎంఎస్పి కంటే తక్కువ ధరకు అమ్ముకోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట నమోదు మరియు ఈ కేవైసీ చేయించుకున్న రైతులందరూ కూడా కొనుగోలు కేంద్రంలో మీ పంట వివరాలను తెలియజేసి కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలను తక్కువ ధరకే అమ్ముకోరాదని మండల వ్యవసాయ అధికారి పి. శిరీష రైతులకు సూచించారు.

## నేడే ఫ్రీ ఫెర్టిలిటీ మెగా క్యాంప్ : డాక్టర్ బి. సౌమ్య




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఫైవ్ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో నేడే ఫ్రీ ఫెర్టిలిటీ మెగా క్యాంపు ను నిర్వహిస్తున్నట్లు ఫైవ్ ఫెర్టిలిటీ సెంటర్ వైద్యులు డాక్టర్ బి .సౌమ్య మంగళ వారం తెలిపారు. బుధవారం జరుగనున్న మెగా క్యాంపులో ఫ్రీ కన్సల్టేషన్, కౌన్సిలింగ్, ఆంద్రాలజీ, కన్సల్టేషన్ , స్కానింగ్, సె.మ న్ ఎనాలసిస్ ఉచితంగా చేపడుతుందని తెలి పారు. ఐవిఎఫ్ ప్రొసీజర్ అవసరమైతే డిస్కౌంట్ ఇస్తామని ప్రజలు ఈ ఫ్రీ ఫెర్టిలిటీ మెగా క్యాంపును వినియోగించుకోవాలని డాక్టర్ సౌమ్య తెలిపారు. ఫైవ్ ఫెర్టిలిటీ మెగా క్యాంపు ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు జరుగుతుందని మంగళగిరి నియోజకవర్గంలోని సంతాన సాఫల్య కేంద్ర మును వినియోగించు కోవాలని ఫైవ్ ఫెర్టిలిటీ వైద్యులు డాక్టర్ సౌమ్య కోరారు..

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు బీజేపీ నేతల అభినందనలు



**గుంటూరు మేజర్ న్యూస్:**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీ గా నియమితులైన సందర్భంగా మంగళవారం తాడేపల్లిలో ఆయన నివాసంలో గుంటూరు జిల్లా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా వారిని కలిసి దుశాలువతో సత్కరించి వారిని అభినందించడం జరిగింది. అభినందించిన వారిలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, బీజేపీ సీనియర్ నాయకులు నేరళ్ళ మాధవ్ రావు, చరక కుమార్ గౌడ్, వై. వి. సుబ్బారావు, తోట శ్రీనివాస్ రావు, భజరంగ్ రామకృష్ణ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన హిందూ ఫార్మసీ విద్యార్థులు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల బి. ఫార్మసీ, ఫార్మా డి విద్యార్థులు కె.వి.ఎస్.ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల మార్చి 12,13 తేదీలలో నిర్వహించిన నేషనల్ స్పోర్ట్స్ యుటోరియా అంతర కళాశాల పోటీలలో పాల్గొని వాలీబాల్, క్యారమ్స్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి.హెచ్. అజిత్ బాబు పాల్గొని వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు తమ అభినందనలు తెలియ చేస్తూ పాల్గొన్న 12 మంది విద్యార్థులకు ప్రతి విద్యార్థికి 1000 రూపాయలు చొప్పున నగదు బహుమతిని అందజేశారు.

# అన్న క్యాంటీన్లలో గ్రీన్ ఎనర్జీ ఉండేలా చర్యలు

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,**

అన్న క్యాంటీన్లలో గ్రీన్ ఎనర్జీ, పరిశుభ్రత ఉండేలా అక్షయ పాత్ర, ఇంజీనీరింగ్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం చుట్టగుంట దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ఫ్లోరింగ్ మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ అన్న క్యాంటీన్ల పరిసరాల్లో పచ్చదనం పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. చుట్టగుంట దగ్గరలోని క్యాంటీన్ వద్ద ఫ్లోరింగ్ పనులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. పరిసరాల్లో ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాల న్నారు. ప్రజలు క్యాంటీన్లో అందే ఆహారంపై తమ అభిప్రాయా లను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ చేయవచ్చన్నారు.

# వర్గీకరణలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవడం పట్ల హర్షం

## - మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్:**

వర్గీకరణ విషయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని యూనిట్ తీసుకుంటూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళ వారం గుంటూరులోని అరండల్ పేటలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లా డుతూ 2000 సంవత్సరంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు జరిపి వేలాది ఉద్యోగాలు మాదిగలకు వచ్చేలా చేశారని గుర్తు చేశారని గుర్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, దళిత, బహుజన, ప్రజా సంఘాలు వర్గీకరణకు మద్దతు తెలిపాయన్నారు.కొన్ని సాంకేతిక కారణాల వలన మధ్యలో కొంత అంతరాయం కలిగిందని అయితే సుప్రీం కోర్టు తీర్పుతో వర్గీకరణ అమలుకు దేశ వ్యాప్తంగా ఆమోదం లభించిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పట్ల వైసిపి ఇంతవరకు తన వైఖరి ఏమిటో ఇంతవరకు చెప్పక పోవడం ఆ పార్టీ దళిత వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. ఇప్పుడైనా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శాసన సభ, మండలిలో వర్గీకరణ పట్ల తమ వైఖరి తెలిపి చేసిన తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్ ఎస్ అధ్యక్షులు చావలి బాలస్వామి మాట్లాడుతూ వర్గీకరణ చేసినందుకు యావత్తు మాదిగ జాతి, ఎం జె ఎస్ ఎస్ తరపున కృతజ్ఞతలు కూటమి ప్రభుత్వానికి తెలియజేశారు. మాదిగ జన సేవా సమితి నాయకులు అత్తోట జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ వర్గీకరణ జరగడం ద్వారా విద్యా రంగంలో, ఉద్యోగ విషయాల్లో, సామాజికపరంగా మాదిగ కులస్తులకు చాలా మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జనసేవ సమితి నాయకులు చావలి బాలస్వామి, అత్తోట జోసెఫ్ కుమార్, అప్పారావు, ఏసుదాసు, సౌపాటి రమేష్ పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో ఇఫ్తార్ విందు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్. దుగ్గిరాల**

మండల పరిషత్ కార్యాలయంలో రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం ఎంపీపీ షేక్ జబీన్ షాదిక్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు , అధికారులు ఎంపీపీ షేక్.జబీన్ సాదిక్ దంపతులకు పుష్పగు చ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షు రాలు కే.సంనేని అనిత, గూడూరు వెంకటరావు ఎండి . నిజాముద్దీన్, డిసి చైర్మన్ గొరనేని అనిల్, మాజీ ఎంపీపీ వెని గళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, యేళ్ళ జయలక్ష్మి ,ఎంపీటీసీ సభ్యులు. చి లువూరు మరియరోజమ్మ ,టి .అశోక్ , పుతుం బాక సాయి కృష్ణ , మాజీ ఎంపీపీ ఉన్నాం ఝాన్సీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండూరు ముత్తయ్య, శృంగారపురం సర్పంచ్ కొండూరు సుధారాణి, సర్పంచులు పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ,పలుకూరి మేరెమ్మ ,ఇత్తడి రమేష్, దేశం పార్టీ నాయకులు కొరిటాల సురేష్ ,ఎండి జలాలుద్దీన్, యేమి నేని కోటేశ్వరరావు ,తోటకూర సీతారామయ్య , నందిపాటి జోగారావు, కాబోతు దేవదాసు ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు , ఎంఈఓ లు కాజా లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాసరావు ,ఇఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ,ఏవో చంద్రమోహన్, ఏపీఎం సురేష్ ,మండల అధికారులు, దుగ్గిరాల పంచాయతీ సెక్రెటరీ కె.వివేకానంద తో పాటు పలువురు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సహాయకురాలికి పదోన్నతి

**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వెల్దుర్తి మండలం ఉప్పలపాడు -1 అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న సహాయకురాలికి కార్యకర్తగా పదోన్నతి లభించినట్లు ఐసిడిఎస్ అధికారి మంగళవారం తెలిపారు. ఇప్పటివరకు ఆ సెంటర్ లో పోస్ట్ ఖాళీగా ఉండటంతో నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందని, ఈ నెల 15 నుండి అంగన్వాడి కార్యకర్త పోస్టు ఫుల్ ఫిల్ అయినందున నోటిఫికేషన్ ను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## ముగిసిన సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్స్





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి జరగవలసిన ఎన్నికలకు సంబంధించి కార్యవర్గా నామినేషన్లకు నేటితో గడువు ముగిసింది. ఈ కార్యవర్గంలో అధ్యక్ష పదవికి చిలకా చంద్రశేఖర్, గంగూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్ష పదవికి చిన్నం మణిబాబు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, సెక్రటరి పదవికి బయ్యావరపు నరసింహారావు, పి.హరిమణికంఠ, సబ్ కోర్టు సెక్రటరి పదవికి షేక్ జాని ఖాజావలి, జొన్నలగడ్డ విజయ్ కుమార్ పదవికి పోటీ పడుతున్నారు. జాయింట్ సెక్రటరి గుజ్జర్లపూడి సురేష్ బాబు, ట్రెజరర్ పదవికి బుర్రి సైదయ్య, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి తవ్వ హరనాథ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి నిమ్మకాయల నాగులు, లైబ్రేరియన్ పదవికి ఉల్లం మధుబాబు, లేడీ రిప్రజెంటేటివ్ పదవికి మహంకాళి కోటేశ్వరమ్మలు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ వేయటంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నికవుతారు. నామినేషన్లను ప్రధాన ఎన్నికల అధికారి జి.మార్కురావు, సహాయ ఎన్నికల అధికారి యన్. ఆంజనేయులకు అందజేశారు.

## జీఎంసీ కార్మికులు రేడియం జాకెట్స్, గ్లౌజులు ధరించాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారీ వెంబడి వ్యర్ధాలను తొలగించే కార్మికులు రేడియం జాకెట్స్, గ్లౌజులు ధరించి విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిషనర్ ఆదేశాల మేరకు బయాలజిస్ట్ రామారావు నేతృత్వంలో కాకాని జంక్షన్ నుండి బుడంపాడు జంక్షన్ వరకు కార్మికులు జాతీయ రహదారి వెంబడి ఉన్న వ్యర్ధాలను తొలగించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి వ్యర్ధాలు గుట్టలుగా ఉంటున్నాయని, రాత్రి సమయాల్లో వ్యర్ధాలను వేసే వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యర్ధాలకు కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతుందన్నారు.

అలాగే ప్రధాన రహదారి వెంబడి కూడా ప్లాస్టిక్ వ్యర్ధాలు వేస్తున్నారని, ఆయా వ్యర్ధాల తొలగింపుకు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కార్మికులను కేటాయించుకొని చేస్తున్నామన్నారు. జాతీయ రహదారిపై నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది కనుక విధులు నిర్వహించే కార్మికులకు రేడియం జాకెట్స్ అందిస్తున్నామని, వాటిని తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రజలు కూడా సహకరించి, వ్యర్ధాలను రహదారి వెంబడి వేయకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వార్షిక కార్యచరణ ప్రణాళిక( 2025) పై సిబ్బందికి శిక్షణ

**ప్రకృతి వ్యవసాయం చేద్దాం ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుదాం**

**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి.**



నరసరావుపేట మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయ 2025 వార్షిక కార్యచరణ ప్రణాళికలో పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్నటువంటి గ్రామాల్లోని రైతులు ప్రతి ఒక్కరూ ఈ ప్రణాళికలో భాగస్వామ్యం కావాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమలకుమారి అన్నారు. గురువారం నరసరావుపేట రావిపాడు రోడ్డు లోని బృందావనంలో రెండవ రోజు సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ల, సబ్ డివిజన్లోని సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్ కుమార్ జూమ్ వీడియో కాల్ ద్వారా సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం ప్రకారం భూమి అనారోగ్యానికి గురై, రసాయనక ఆహారం తింటూ ప్రజలందరూ అనారోగ్యానికి మారుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్లో ఈ పరిస్థితిని అధికమించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (ఎపిసిఎన్ఎఫ్) విధానంలో రైతులు పంటల సాగు చేయటమే శరణ్యంగా మారిందని, అదేవిధంగా భూమి ఆరోగ్యంగా ఉంటే పంట కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఉన్న రైతులు విస్తీర్ణం మొత్తం పిఎండిఎస్ (ప్రీ మాన్ డ్రై సోయింగ్ ) 31 రకాల విత్తనాలను వారి పొలంలో సాగు చేసుకునే విధానం గా ప్రతి ఒక్క సిబ్బంది రైతులను మార్చే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ రాంచంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు సాగు చేసే విధి విధానాలు, వరి,ప్రత్తి మిరప, కంది,మొక్కజొన్న, కూరగాయలు మొదలగు పంటలలో రైతులు ప్రధాన పంటతో పాటు ఐదు రకాల అంతర పంటలు వేయాలని అంతర పంటలు వేయటం వలన అదనపు ఆదాయము, ప్రధాన పంటకు కావాల్సిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది ప్రధాన పంట ఆరోగ్యంగా ఉండి పంట దిగుబడి పెరిగే రైతుకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ 2025 కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్క సిబ్బంది మీయొక్క గ్రామాలలో రైతుల భూమి విస్తీర్ణం, పంట, పశువులు, వివరాలను నమోదు చేసుకోవాలని, రైతు సేవా కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతుల వివరాలను సేవా కేంద్రంలో ఉంచాలన్నారు. ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఒక్క రైతు 31 రకాల విత్తనాలను తమ పొలంలో వేసుకునే విధంగా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్క సిబ్బందిపై ఉందని అదేవిధంగా విత్తనాలు సాగువలన వారికి కలిగే లాభాలను రైతులకు వివరించాలని ఆమె తెలియజేశారు. పల్నాడు జిల్లా అడిషనల్ డిపిఎం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ సంఘం పరిధిలో ఎన్పీయం షాపు ఉండే విధంగా చూడాలని, గ్రామాల్లోని రైతులకు కావాల్సిన ఇన్పుట్స్ ఖరీఫ్ ముందుగానే సిద్ధం చేసుకోవాలని, పిఎండిఎస్ విత్తనాల కొరకు మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పిచ్చడం జరుగుతుందని, సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్ఎఫ్ఏలు మన్విత, లక్ష్మి, జిల్లా శిక్షకుడు సైదయ్య, ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సౌజన్య,అప్పలరాజు, మేరీ, మాస్టర్ ట్రైనర్లు సిబ్బంది పాల్గొన్నారు..

## డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద భూ యజమానులకు దక్కే ప్రయోజనాలు కౌలు రైతులకు అందాలి

**లోక్ సభలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

సానుకూల దృక్పథంతో ధరలు స్థిరీకరించి మిర్చికి రూ.11700లను కనీస మద్దతు ధరగా నిర్ణయించి మిర్చి రైతులను సరైన సమయంలో ఆదుకున్నందుకు గాను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ముందుగా టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ లో భాగంగా రైతులకు సరికొత్త గుర్తింపు కార్డుల అంశంపై ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. అగ్రి స్టాక్, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ లో భూయజమానులకు దక్కే ప్రయోజనాలన్నీ కౌలు రైతులకూ అందించాలని, వీరిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించాలని కోరారు.

ఏపీలో మిర్చి, వరి, ప్రత్తి వంటి పంటలను సాగు చేస్తూ.. 65-70 శాతానికి పైగా కౌలు రైతులు ఉన్నారని, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే వీరి సాధికారత కోసం ప్రగతిశీల చట్టాన్ని ప్రవేశపెట్టారని, తను కూడా కౌలు రైతుల కోసం ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టినట్లు ఎంపీ లావు వెల్లడించారు. అసలు కౌలు రైతులను డిజిటల్ అగ్రికల్చర్ మిషన్లో చేర్చే యోచన ఉందా? అని ఎంపీ లావు ప్రశ్నించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందిస్తూ.. కౌలు రైతుల కోసం వివిద రాష్ట్రాలు అనేక పథకాలు, విధాన నిర్ణయాలు తీసుకున్నాయని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి కౌలు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం కూడా వారికి అనుకూలమైన విధంగా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025 కార్యక్రమాన్ని విజయవాడ ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా, పోటీ కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించనున్న ఈ క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాల్లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి,ఉరుకుల పరుగుల రోజువారి జీవితంలో ఒత్తిడి తగ్గించుకునేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆటలు ఆడడం వలన శరీరానికి, మనసుకి చాలా ఆనందంగా ఉంటుంది అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు షటిల్, త్రోబాల్, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, కబడ్డీ, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ వంటి పోటీలను ఏర్పాటు చేశారు.

# ఒకే కాన్పులో ముగ్గురు జననం

**- గుంటూరు సిటిజన్ హాస్పిటల్లో అరుదైన ఆపరేషన్**

**- సిటిజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాలకృష్ణ**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**


గుంటూరు శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డులో ఉన్న సిటిజన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మహిళ ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారులకు జన్మనిచ్చిందని సిటిజన్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బాలకృష్ణ పేర్కొన్నారు. ఆయన వివరాల మేరకు హైదరాబాద్ కు చెందిన 26 సంవత్సరాల పద్మావతికి పెళ్లైన గత నాలుగు సంవత్సరాలుగా పిల్లలు కలుగలేదు. దీంతో గత సంవత్సరం పద్మావతి తన కుటుంబ సభ్యులతో గుంటూరులోని సిటిజన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్ భాగ్యలక్ష్మిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె పిలల వైద్య నిపుణులు డాక్టర్ రాజా సంరక్షణలో పద్మావతికి పరీక్షలు నిర్వహించారు. సంవత్సరం పాటు మందులు వాడుతున్న నేపథ్యంలో పద్మావతి సాధారణ పద్దతిలో గర్భం దాల్చి పండంటి ముగ్గురు ఆడ పిల్లలకు ఆదివారం జన్మనిచ్చింది. తల్లి, చిన్నారులు ముగ్గురు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆమె కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ముఖ్యంగా గుంటూరు సిటిజన్ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో పిల్లలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్సల ద్వారా వైద్య సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ ఎస్ భాగ్యలక్ష్మి తెలిపారు. సిటిజన్ హాస్పిటల్ నిర్వాహకులైన డాక్టర్ బాలకృష్ణకు, డాక్టర్ భాగ్యలక్ష్మీలకు పద్మావతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రముఖ దేవాలయాల తరహాలో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి

**మౌలిక వసతులు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి**

**దేవాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ పై మంత్రి నారా లోకేష్ సమీక్ష**

**తాడేపల్లి మేజర్ న్యూస్:**



మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ప్రముఖ దేవాలయాల తరహాలో అభివృద్ధి చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి సంబంధించి అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై మంత్రి సమీక్షించారు. కొండ దిగువన ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, పానకాల నరసింహస్వామి, గండాలయ స్వామి దేవాలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణం, వసతి, ఇతర సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మన సంప్రదాయాలను పాటిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులు రెండు, మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లుగా సౌకర్యాలు, వసతి కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందుకు ఆలయ పండితులతో పాటు నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా డిజైన్ ను పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. ఏడాదిలోగా నిర్మాణాలను పూర్తిచేయాలని నిర్దేశించారు. ఎకో పార్క్ అభివృద్ధిపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్రమోహన్, ఎస్ఎంజీ కన్సల్టెంట్ మూర్తి, ఏపీటీడీసీ ఈడీ శేషగిరిరావు, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఈవో కోటిరెడ్డి, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు ఎమ్.శ్రీనివాస దీక్షితులు, ఏపీటీడీసీ ఎస్ఈ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏ ఎన్ యు దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఈనెల 31 తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు**

**ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :**

గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యాసంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. న్యూఢిల్లీ, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతి కలిగి యూజీ, పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పీజీ ఆర్ట్స్ 11 కోర్సులు, యూజీ ఆర్ట్స్ 9 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, యూజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.

పీజీ సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బొటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, వుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంసీఏ తదితర 11 సైన్స్ కోర్సుల లో ప్రవేశం పొందే అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. కోర్సుల కాలవ్యవధి, విద్యా అర్హతలు, ఫీజులు తదితర వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం అధికారిక వెబ్సైట్ నుండి, మరియు ఫోన్ నంబర్స్ - 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని తెలిపారు.

# ఏ ఎన్ యు దూరవిద్య ఎంబీఏ ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్షా షెడ్యూల్ విడుదల

**ఈనెల 23న ప్రవేశ పరీక్ష**

**సాధారణ ఫీజు రూ.500 తో అదే రోజు పరీక్ష హాజరుకు వెసులుబాటు**

**రాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**ఏపీ ఐసెట్ ర్యాంకర్లు నేరుగా ప్రవేశాలు పొందవచ్చు.**

**ఏ ఎన్ యు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు.**

ఏ ఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :-ఏ ఎన్ యు దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశ పరీక్ష షెడ్యూల్ను విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ప్రవేశ పరీక్ష వివరాలను వివరించారు. ఈనెల 23వ తేదీ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు.

ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేయని అభ్యర్థులు నేరుగా టెన్త్ క్లాస్, డిగ్రీ ప్రొవిజినల్, మార్కుల జాబితా అభ్యర్థి ఫోటో తోపాటు సాధారణ ఫీజు రూ. 500 చెల్లించి, పరీక్ష జరిగే 23వ తేదీన నేరుగా హాజరు కావచ్చు అన్నారు. సంబంధిత ప్రవేశ పరీక్ష ఫలితాలును ఈనెల 25వ, తేదీన సాయంత్రం విడుదల చేస్తామని చెప్పారు.



**ప్రవేశ పరీక్ష కేంద్రాలు:-**

సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు), ఆదిత్య డిగ్రీ కాలేజ్ (కాకినాడ), ఎం ఎస్ ఆర్ ఎస్ సిద్దార్థ డిగ్రీ కాలేజ్ (విశాఖపట్నం), గీతం డిగ్రీ కాలేజ్ (ఒంగోలు), గేట్ డిగ్రీ కాలేజ్ (తిరుపతి), శ్రీ విజయ దుర్గ డిగ్రీ కాలేజ్ (కర్నూలు), శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ (అనంతపూర్) మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

**వారికి ఎంట్రన్స్ మినహాయింపు..**

ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లను పొందవచ్చు. ప్రత్యేకంగా ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.

**అర్హతలు..**

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీస విద్యార్హతలు కలిగి ఉండాలి. రెండేళ్ల వ్యవధి ఎంబిఏ జనరల్ కోర్సులకు ఏదైనా సబ్జెక్టులో డిగ్రీ కలిగి ఉండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిగ్రీలో 45 శాతం, మిగిలిన వారికి 50% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలని సూచించారు.ఎంబీఏ జనరల్ లో ఫైనాన్స్,మార్కెటింగ్,హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్మెంట్, బిజినెస్ ఎనాలిటిక్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ మొత్తం 8 స్పెషలైజేషన్స్ ఉన్నాయి. అందులో రెండిటిని మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఎంసిఏ కోర్సులకు పది తర్వాత ఇంటర్, డిగ్రీ లేదా ఇంజనీరింగ్, డిప్లొమా తర్వాత డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఎంసిఏ కోర్సులకు డిగ్రీలో తప్పనిసరిగా మ్యాథ్స్ చదివి ఉండాలి. దూర విద్యలో మ్యాథ్స్ డిగ్రీ చదివిన వారిని కూడా అర్హులుగా గుర్తిస్తారు. డిగ్రీలో మ్యాథ్స్ చదవని విద్యార్థులు ఇంటర్లోనైనా మ్యాథ్స్ సబ్జెక్టును చదివి ఉండాలి అని వెల్లడించారు.ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వర్సిటీ వెబ్సైట్ నుండి హాల్ టికెట్లను, ర్యాంక్ కార్డులు పొందవచ్చు అన్నారు. మరిన్ని వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం అధికారిక వెబ్సైట్ నుండి, ఫోన్ నంబర్స్ 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని తెలిపారు.

## స్వర్ణాంధ్ర దిక్సూచి వాట్సాప్ గవర్నెన్స్

### ప్రజాపాలనకు ఇదొక గేమ్ చేంజర్

### అసెంబ్లీ వేదికగా వాట్సాప్ గవర్నెర్స్ పై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అద్భుత ప్రసంగం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గొప్ప ఆలోచనలతో ప్రారంభించిన వాట్సాప్ గవర్నెర్స్ పై అసెంబ్లీ వేదికగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ గొప్ప ప్రసంగమిచ్చారు. ప్రభుత్వ సేవలను ప్రజల అరచేతిలోకి తీసుకొొచ్చిన ఈ విధానం ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. టెక్నాలజీని ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, వారికి ప్రభుత్వానికి మధ్య దూరం తగ్గించేందుకు తీసుకుంటున్న ఈ చర్యలు మార్పునకు నాందిగా, సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047కు దిక్సూచిగా నిలుస్తాయిని అభిప్రాయపడ్డారు. మంగళవారం అసెంబ్లీ వేదికగా వాట్సాప్ గవర్నెర్స్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడారు. తొలుత ఇలాంటి గొప్ప సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాతాలు తెలిపారు. బై ద పీపుల్, ఫర్ ద పీపుల్ అనేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నిదర్శనమని చెప్పారు. మన మిత్ర యాప్ ద్వారా పరిపాలన సౌలభ్యం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం మూడు ముక్కలాట పేరిట ప్రభుత్వ యంత్రాంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను దూరం చేసిందని మండిపడ్డారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గొప్ప విజన్ తో వాట్సాప్ గవర్నర్స్ ద్వారా 161 సేవలను ప్రారంభించి, 200పైగా సేవలకు పెంచారని తెలిపారు. అరచేతిలో ఒక్క క్లిక్ తో ప్రభుత్వ సేవలను సత్వరం పొందవచ్చని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడు లోకేష్ ను షేర్ చేసేలా వాట్సాప్ గవర్నెర్స్ లో సేవలను అందించగలిగితే అంబుల్స్, పోలీసు సేవలను తక్షణమే పొందగలిగే అవకాశం ఉంటుందని సభాపతికి విన్నవించారు. కులం చూడం, మతం చూడం అనే నినాదంతో ప్రతి వ్యవస్థనూ అవినీతిమయం చేశారని గత ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. తాజాగా తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెర్స్ ద్వారా సేవలన్నీ పారదర్శకంగా అందుతాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెర్స్ తో ప్రజలకు సత్వర సేవలతోపాటు రవాణా ఖర్చులు, సమయం ఆదా అవుతాయని స్పష్టం చేశారు. క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్సులు, మ్యారేజీ సర్టిఫికెట్లు, మున్సిపల్ సేవలను అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా సంక్షేమ పథకాలూ అమలవుతాయని చెప్పారు.

## బాలల సంరక్షణ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



జిల్లాలో బాలల సంరక్షణ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూఅన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల రక్షణ చర్యలు సక్రమంగా అమలు కోసం ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో బాలల సంక్షేమ మరియు సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీలు వారి పరిధిలోని బాల, బాలికల రక్షణ, పునరావాసం, విద్యా , వైద్యం తదితర అంశాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో సక్రమంగా పౌష్టికాహారం అందించేలా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట బాలలను వెంటనే పాఠశాలలో చేర్పించాలని , కౌమార బాలలు పాఠశాల నుంచి డ్రా పౌట్స్ కాకుండా నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న బాలలకు స్కిల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా నైపుణ్యాలపై శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాలల స్నేహ పూర్వక కార్యక్రమాలైన పార్కులు, ఇతర మౌలిక సౌకర్యాల కల్పన కోసం మున్సిపాల్టీలు, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల వసతి సదనాల్లోని సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ యం. ఉమా దేవి, జిల్లా వైద్యాధికారి డా. విజయలక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, కార్మికశాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మెప్మా పీడీ విజయలక్ష్మీ, విభిన్న ప్రతిభావంతులు ఏడీ సువార్త, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## సునీతా విలియమ్స్ క్షేమంగా రావాలంటూ ప్రత్యేక పూజలు

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అంతరిక్ష పరిశోధకురాలు సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి భూమి మీదకు క్షేమంగా రావాలంటూ జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరికొన్ని గంటల్లో భూమి మీదకు చేరుకోనున్న సునీతా విలియమ్స్ , విల్మోర్ ప్రయాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా గమ్యాన్ని చేరుకోవాలని మూలవిరాట్ ఆంజనేయ స్వామికి సునీతా విలియన్స్ పేరు మీద పూజారి పవన్ కుమార్ ప్రత్యేక అర్చన చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఐదు రోజుల పరిశోధన కోసం అంతరిక్షం చేరుకున్న సునీతా విలియమ్స్ బృందానికి అనుకోని అవాంతరాలు ఏర్పడటంతో సుమారు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండాల్సి వచ్చిందన్నారు. 288 రోజుల తరువాత ఆమె భూమి మీదకు చేరుకోవటానికి అన్ని ఏర్పాట్లు జరిగాయని ఈ ప్రయాణంలో ఎటువంటి సమస్యలు రాకూడదని . కోరుకున్నారు. గతంలో ఎన్నోసార్లు అంతరిక్షంలోకి వెళ్లి వచ్చిన సునీతా విలియమ్స్ ఈసారి కూడా క్షేమంగా తిరిగి రావాలని ప్రపంచం అంతా కోరుకుంటుందని ఆళ్ళ హరి తెలిపారు. పూజాది కార్యక్రమంలో కోలా అంజి, వడ్డె సుబ్బారావు, బియ్యం శ్రీను, తోట వెంకటేశ్వర్లు, జక్కా శివన్నారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.